




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 29 జనవరి 2026


# రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు

**ప్రభుత్వంపై భారం లేకుండా సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం.**

**భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ & సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిగా పారదర్శకంగా, అవినీతి రహితంగా ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక సంస్కరణలు అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం కర్దనూర్ గ్రామంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల కాంప్లెక్స్‌కు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ,ప్రజలకు సౌకర్యవంతంగా, అత్యాధునిక సదుపాయాలతో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా నిర్మిస్తున్నామన్నారు. మొదటి విడతగా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోపల ఉన్న 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఇంటిగ్రేటెడ్ కార్యాలయములో 11 క్లస్టర్లుగా ఏర్పాటు చేస్తున్నట్లు నిర్ణయించామని తెలిపారు . అందులో భాగంగా నేడు సంగారెడ్డి జిల్లా కర్దనూర్‌లో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. దీనికి సుమారు మూడు ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. 20వేల ఎస్ఎఫ్టీలో నిర్మిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వంపై భారం పడకుండా ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో రాజ్ పుష్ప ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్స్‌ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు నిర్మాణ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రాబోయే ఆరు నెలల్లో అధునాతన హంగులతో భవన నిర్మాణం పూర్తి చేయాలని సూచించినట్లు చెప్పారు. అలాగే కనీసం ఐదేళ్ల పాటు ఆయా భవనాల నిర్వహణ బాధ్యత కూడా నిర్మాణ సంస్థలదే ఉండేలా నిబంధనలు పొందుపరిచామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలోకొత్తగా పెళ్లి రిజిస్ట్రేషన్‌కు వచ్చే జంటలకు ,చిన్న పిల్లలతో వచ్చే తల్లులకు, దివ్యాంగులకు వయోవృద్ధులకు,పేద ప్రజలకు అవసరమైన అన్ని అధునాతన హంగులతో ఫైవ్ స్టార్ వసతులతో, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా సామాన్య ప్రజలకు అందుబాటులో తేనున్నామని తెలిపారు.

మిగతా 2 లో..

# గ్రామీణ మహిళల ఆరోగ్యరక్షణే లక్ష్యం

**సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్.**

**ఆరోగ్య మహిళ పీహెచ్సీలు, మొబైల్ క్యాంపులతో మహిళలకు వైద్య సేవలు... జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య .**



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు వచ్చే రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించి ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందని సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలోబుధవారం సంగారెడ్డి లోని ఎస్ ఎస్ గార్డెన్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్తో పాటు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ.. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు, వైద్య సలహాలు అందిస్తామని తెలిపారు. క్యాన్సర్‌పై ఉన్న భయాలు, అపోహలను తొలగించి మహిళల్లో ధైర్యం నింపడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.గ్రామీణ మహిళలు

మిగతా 2 లో..

# నేషనల్ హైవే రోడ్డు.. రైతులకు గోడు..!

**రైతులకు సమాచారం అందించకుండా రోడ్డు పనులు**

**ఇష్టానుసారంగా వ్యవసాయ పొలాల్లోపైపుల తొలగింపు**

**పంటలకు నీరు ఎలా పెట్టాలో అర్థం కాక ఇబ్బందులు పడుతున్న రైతులు**



**న్యాల్కల్ సూర్య మేజర్ న్యూస్ :**

సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలో 161 జాతీయ రహదారిపై నూతనంగా వేస్తున్న నాలుగు లైన్ల రోడ్డు రైతులకు కన్నీరుతెచ్చి పెడుతున్నది. గతంలో ఈ రోడ్డు పనులు చేపట్టే సమయంలో రోడ్డు ఇరువైపులా ఉన్న వ్యవసాయ పొలాల రైతులు.. సారు.. మా పొలాల వద్ద ఉన్న వ్యవసాయానికి సంబంధించిన పైపులైన్ లు తెగిపడుతున్నాయని సంబంధిత శాఖ అధికారులు, రోడ్డు పనులు చేస్తున్న సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రైతులకు ఇబ్బందులు లేకుండారోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. కాని మళ్లీ రోడ్డు సైడ్ వాల్స్ కు మట్టి వేస్తున్న

మిగతా 2 లో..

# రాజశ్యామల యాగం లో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి లోని పోతిరెడ్డి పల్లి చౌరస్తా సమీపం లో దత్తగిరి ఆశ్రమం అద్వర్యం లో లోక కల్యాణార్థం నిర్వహించిన రాజ శ్యామల యాగం లో పాల్గొన్నారు . ఈ సందర్బంగా దత్తగిరి ఆశ్రమం పీఠాధిపతి అవధూతగిరి మహారాజ్ నేతృత్వం లో పండితులు , వేద పాఠశాల విద్యార్థులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితులు తమ మంత్రోచ్చారణ తో రాజశ్యామల యాగం ను మంత్రి దామోదర్ రాజనర్సింహ చే నిర్వహించారు .అనంతరం పూర్ణహుతి కార్యక్రమం లో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు.



మిగతా 2 లో..



# గద్దెపై కొలువుదీరిన సారలమ్మ....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మండలంలోని కూటిగల్ గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. తొలి రోజు సారలమ్మ తల్లి గద్దెపై కొలువుదీరింది. ఒగ్గుడోళ్ళు, డప్పు చప్పులతో, శివసత్తుల పూనకాల మధ్య కోయ పూజారులు సారలమ్మను వనం నుండి

మిగతా 2 లో..

# రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు





(మొదటి పేజీ తరువాయి..)

భవిష్యత్తులో అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు శంకుస్థాపనలు చేసి, పూర్తి హంగులతో భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.రాజ్ పుష్ప సంస్థ తమ స్వస్థలమైన కరీంనగర్ జిల్లాలో కూడా ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మించేందుకు ముందుకు రావడాన్ని అభినందించారు. రాజ్ పుష్పతో పాటు అపర్ణ వంటి ఇతర సంస్థలు కూడా ముందుకు రావడం సంతోషకరమని అన్నారు.

భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే, భూమికి భూధార్ మ్యాప్‌ను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. భూభారతి కార్యక్రమం ద్వారా ఎక్కడ రిజిస్ట్రేషన్ జరిగినా ఒకే ప్లాట్‌ఫారంలో భూమి వివరాలు, సరిహద్దులు, నిషేధిత సర్వే నెంబర్ల వివరాలు లభించే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నట్లు చెప్పారు.కొత్త యాప్ ద్వారా డబుల్, ట్రిపుల్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూములు అక్రమ రిజిస్ట్రేషన్లను జరుగకుండా ఉంటుందని స్పష్టం చేశారు. భూధార్ కార్డు పూర్తయ్యాక పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. అధునాతన టెక్నాలజీతో భూములు సర్వే చేపడుతున్నామని అందుకు 5500 మంది లైసెన్స్ కలిగిన సర్వేయర్లను నియమించామని ,అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సర్వేలు నిర్వహించేందుకు ఆధునిక పరికరాలు కొనుగోలు చేశామని చెప్పారు. భూ సమస్యలు తగ్గితే జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులు రాష్ట్రానికి మరింతగా వస్తాయని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి పటాన్‌చెరు పారిశ్రామిక హబ్‌గా మారిందని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారు దావోస్ పర్యటనలో 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. దేశాన్ని ప్రపంచంలో మూడో స్థానానికి తీసుకురావాలంటే భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు.గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల ప్రజలకు అనేక భూ సమస్యలు వచ్చాయని, దాని కారణంగా ప్రజలు ఆందోళనలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా ఆ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్లు & స్టాంప్స్ శాఖ కమిషనర్ రాజీవగాంధీ హనుమంతు మాట్లాడుతూ రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం సుమారు రూ.14,500 కోట్ల ఆదాయం సమకూరుతోందని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 144 సబ్ రిజిస్టర్ కార్యాలయాలు పనిచేస్తున్నాయని, ఓఆర్ఆర్ పరిధిలోని మరియు వెలుపల ఉన్న కార్యాలయాలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసి సమీకృత భవనాలు నిర్మించాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుందని చెప్పారు. పటాన్‌చెరు పరిధిలో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం మంజూరుతో పాటు సమీకృత సబ్ రిజిస్టర్ కార్యాలయ భవన నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ప్రతిరోజూ రిజిస్ట్రేషన్లు, స్టాంపు కొనుగోలు తదితర సేవల కోసం అధిక సంఖ్యలో ప్రజలు వస్తుంటారని, వారి సౌకర్యార్థం ఒకే భవనంలో అన్ని సేవలు అందించే విధంగా ఈ సమీకృత కార్యాలయాలను అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫయీమ్, జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్లు , ఆర్డీఓ, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి,రాజ పుష్ప ఇంఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి శ్రీనివాస్ రెడ్డి ,రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, డాక్యుమెంట్ రైటర్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర జరగాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..



## నేషనల్ హైవే రోడ్డు.. రైతులకు గోడు..!

(మొదటి పేజీ తరువాయి..)

క్రమంలో రైతులకు సమాచారం ఇవ్వకుండా పనులు చేపడుతూ వ్యవసాయ బోరు బావుల వద్ద ఉన్న పంట పొలాలకు పెట్టే పైపులైన్ లను తొలగించారు. రోడ్డు వెడల్పు పనులతో రైతులు తమ పొలాలకు వేసుకున్న పైపులై లైన్ లు విరిగిపోతున్నాయి. పొలాల హద్దులు చెరిగిపోతున్నాయి.. సార్.. మాకు చెప్పకుండా ఇలా చేస్తే ఎలా సార్.. గతంలో తమకు సమాచారం అందించి రోడ్డు పనులు చేశారు.. ఇప్పుడేమో తమకు సమాచారం అందించకుండా పనులు చేపడుతూ పంటపొలాలకు వెళ న్నపైపులైన్ లను తొలగించడం ఏమిటని ప్రశ్నిస్తే.. అప్పుడు రోడ్డు పనులు చేపట్టిన వారికి తెలియదు.. తమకు అంతా.. తెలుసు..! మీకెందుకు సమాచారం అందించాలని అంటూ రైతులపై రోడ్డు పనులు చేపట్టే వారు కన్నెర్ర చేస్తున్నారు. రోడ్డు విస్తరణ పనులు వారు ఇష్టానుసారంగా వ్యవహరించి రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అలాగే పైపులైన్ తొలగించడంతోపంట పొలాలకు నీరు ఎలా పెట్టుకోవాలో అర్థం కాక రైతన్న తన గోడు ను ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితి నెలకొన్నది. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు ఇరువైపులా చేపడుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పంట పొలాలకు నీరు పెట్టే పైపులైన్ లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## గద్దెపై కొలువుదీరిన సారలమ్మ....

(మొదటి పేజీ తరువాయి..)

ఊరేగింపుగా గద్దెకు చేర్చారు. దీంతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది. భక్తులు అమ్మవార్లకు ఎత్తు బంగారం ఇచ్చి ముక్కులు చెల్లించుకున్నారు. గద్దెపై కొలువైన సారాల అమ్మకు మొక్కులు చెల్లించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో కూటిగల్ గ్రామానికి చేరుకున్నారు. జాతరకు వచ్చే భక్తులకు గ్రామపంచాయతీ, జాతర కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసారం బాలకృష్ణ, రెడ్యా నాయక్ తండ గ్రామ సర్పంచ్ రూపేష్ నాయక్, కూటిగల్ గ్రామ ఉపసర్పంచ్ గొల్లపల్లి వేణుగోపాల్ గౌడ్, జాతర కమిటీ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, జాతర కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ మహిళల ఆరోగ్యరక్షణే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

తమ ఆరోగ్యాన్ని పక్కన పెట్టి కుటుంబం కోసం ఎక్కువగా శ్రద్ధ చూపుతారని, దీనివల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు . మహిళలకు ప్రధానంగా వచ్చే క్యాన్సర్లు రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ అని, వీటిని తొలి దశలోనే గుర్తిస్తే పూర్తిగా అరికట్టే అవకాశం ఉందన్నారు.ఇందిరా మహిళా శక్తి, మహిళల కు ముందుగా అవగాహన కల్పించి వారి ద్వారా మహిళలందరికీ విస్తృత అవగాహన కల్పించడంతో క్యాన్సర్ ను అరికట్టవచ్చని అన్నారు.మహిళలు తప్పనిసరిగా తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో ఎత్తు, బరువు తక్కువ పిల్లలను గుర్తించి పౌష్టికాహారం అందించాలని అన్నారు. ఎస్ ఆర్ .ఇ జి ఎస్ కార్యక్రమం ద్వారా న్యూట్రిషన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ.జిల్లాలో ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆరోగ్య మహిళ పీహెచ్సీలుగా గుర్తించామని తెలిపారు. అక్కడ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో మహిళా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో మొబైల్ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏసీ బస్సులతో కూడిన ఈ మొబైల్ క్యాంపుల్లో ఆధునిక వైద్య పరికరాలు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. మేజర్ జీపీలలో, మండల కేంద్రాలలో ఈ మొబైల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని చుట్టుపక్కల ప్రాంతాల మహిళలు మొబైల్ క్యాంపులను వినియోగించుకోవాలని సూచించారు. మహిళలు సంకోచం విడిచిపెట్టి రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించు కోవాలని కోరారు.జిల్లాలో ప్రతి గ్రామానికి ఈ అవగాహన కార్యక్రమం చేరేలా చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలకు సూచించారు. అవసరమైన మహిళలకు మెరుగైన వైద్య చికిత్స అందేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రాన్యూల్స్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి , ఏఐజి హాస్పిటల్ అంకాలాజిస్ట్ ఆంకోప్లాస్టిక్ సర్జన్ మరియు యూసీ బ్రెస్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ప్రజ్ఞ చిగురుపాటి నర్రా , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు , ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళా సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com

గురువారం 29 జనవరి 2026

# సొంతగూటికి చేరిన మాజీ కౌన్సిలర్ సునీల్



**అందోల్ మేజర్ న్యూస్:**

ఆందోల్ -జోగిపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్ కుమార్ తన అనుచరులతో కలసి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ సమక్షంలోసంగారెడ్డిలో తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడాలని పిలుపునిచ్చారు. సమిష్టిగా కలిసి కట్టుగా కష్టపడి పనిచేయాలని పార్టీ శ్రేణులకు ఆయన దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో:-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుశేరి జగన్మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి,సురేందర్ గౌడ్, జి మల్లయ్య, వెంకటేశం, ప్రవీణ్, వీరి సమక్షంలో భారీ ఎత్తున చేరికలు జరిగాయి.

# 11వ వార్డు కౌన్సిలర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా బీర్ల లత శంకర్

**అందోల్ మేజర్ న్యూస్:**



అందోల్ జోగిపేట మున్సిపల్ 11వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గా బీర్ల లతా శంకర్ అభ్యర్థిత్వం ఖరారు అయ్యింది. అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆశీస్సులతో 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. వార్డు నుంచి బిర్లా లతా శంకర్, ఎర్రగొల్ల జానాబాయి మహేష్ యాదవ్ లు టికెట్ ఆశించారు. ఇద్దరి మధ్యన టికెట్ ఎవరికి వస్తుందో అని వార్డు ప్రజలు ఉత్కంఠ గా ఎదురు చూశారు. చివరకు బిఆర్ఎస్ అధిష్టానం ఉత్కంఠకు ముగింపు పలికింది. పార్టీ చేసిన సర్వే ప్రకారం బిర్లా లతా శంకర్ అభ్యర్థిత్వాన్ని మొగ్గుచూపుతో వారికి టికెట్ కేటాయించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో టికెట్ ఇచ్చినందుకు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.11వ వార్డులో బి ఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు సమిష్టిగా ఐక్యమత్యంతో పనిచేసే కాంగ్రెస్ పార్టీని ఓడిస్తామని వారు స్పష్టం చేశారు. ఎన్నికల్లో కెసిఆర్, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ చేసిన అభివృద్ధిని గుర్తించి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఉచిత వైద్య శిబిరం

## 200 మంది గ్రామంలోని చిన్నారులకు పరీక్షలు



**అందోల్ మేజర్ న్యూస్:**

అందోల్ మండల పరిధిలోని కన్ సాన్ పల్లి గ్రామంలో సర్పంచ్ తెనుగు సునీత మహిపాల్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జోగిపేట సురక్ష హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో ఉన్నటువంటి సుమారుగా 200 మంది చిన్నారులకు డాక్టర్ విద్యాసాగర్ వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెంటయ్య, అందోల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, మాజీ ఎంపిటిసి బాలయ్య, గ్రామ నాయకులు కృష్ణ, రమేష్ గౌడ్, గోవర్ధన్, వార్డు మెంబర్ మోహన్, గ్రామ కార్యదర్శి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# హద్నూర్ జీజేసీని సందర్శించిన సర్పంచ్

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మంగళవారం గ్రామ సర్పంచ్ మతంశెట్టి ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరుగుతున్న పనులు నాణ్యతగా ఉండాలని, ఇష్టానుసారంగా పనులు చేపడితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని సర్పంచ్ హెచ్చరించారు. అలాగే పనుల్లో నాణ్యతో పాటు త్వరితగతిన పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పనులను ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతుందన్నారు.




# హద్నూర్ జీజేసీని సందర్శించిన సర్పంచ్

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**





మండల పరిధిలోని హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మంగళవారం గ్రామ సర్పంచ్ మతంశెట్టి ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరుగుతున్న పనులు నాణ్యతగా ఉండాలని, ఇష్టానుసారంగా పనులు చేపడితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని సర్పంచ్ హెచ్చరించారు. అలాగే పనుల్లో నాణ్యతో పాటు త్వరితగతిన పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పనులను ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతుందన్నారు.


# గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

**మునిపల్లి మేజర్ న్యూస్ :**

మండలంలోని చిన్నచెల్మెడ గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చిన్నచెల్మెడ గ్రామ సర్పంచ్ రుద్ర గాయత్రి క్రిష్ణ అన్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా దృష్టికి గ్రామ సర్పంచ్ గాయత్రి క్రిష్ణ తోపాటు గ్రామస్తులు తీసుకెళ్లారు. దీంతో పాఠశాలకు మరుగుదొడ్లు, గ్రామంలో కల్వర్టును మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం మరుగుదొడ్లు పనులను గ్రామ సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గాయత్రి క్రిష్ణ మాట్లాడుతూ మంత్రి దామోదర రాజనర్సింహ్మా సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామానికి ప్రత్యేకంగా నిధులు తీసుకవచ్చుగ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. అందుకు గ్రామస్తులంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పాఠశాల అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన డీసీపీ

**జిన్నారం మేజర్ న్యూస్:**



గడ్డపోతారం మున్సిపాలిటీలో నామినేషన్ల ప్రక్రియను బుధవారం డీసీపీ శ్రీనివాసరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద పోలీస్ శాఖ సిబ్బంది నిర్వహిస్తున్న భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని స్ట్రాంగ్ రూమ్ లను డిసిపి పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేలా చూడాలని అధికారులకు సూచించారు. అభ్యర్థులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డీసీపీ ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కమిషనర్ వెంకటరామయ్య, సీఐ ఎం.రవీందర్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి మంజుల నాగరాజు గౌడ్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మొదటి రోజే పలు వార్డులలోని అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా మంజుల నాగరాజ్ గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తమను గెలిపిస్తాయని వార్డు అభివృద్ధి తమ లక్ష్యమని వారు అన్నారు. వార్డు ప్రజల ఆశీస్సులు తమపై నిండుగా ఉన్నాయని ఎన్నికల్లో కచ్చితంగా గెలుస్తామని అన్నారు.



# నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థి నాగరాజు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణంలోని ముప్పైవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నాగరాజు తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తనను మళ్ళీ గెలిపిస్తాయని నమ్మకం ఉందన్నారు. మళ్లీ ఇంకొకసారి అవకాశం ఇస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి శిరీష బాలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మొదటి రోజే పలు వార్డులలోని అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. తొమ్మిదవ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థిగా శిరీష బాలు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తమను గెలిపిస్తాయని వార్డు అభివృద్ధి తమ లక్ష్యమని వారు అన్నారు. వార్డు ప్రజల ఆశీస్సులు తమపై నిండుగా ఉన్నాయని ఎన్నికల్లో కచ్చితంగా గెలుస్తామని అన్నారు.

# నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టిన గ్రామ సర్పంచ్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్



మంజీరలో నీటి నిల్వలు తగ్గుతుండడం వచ్చే వేసవికాలంలో నీటి సమస్య రాకుండా ఉండేందుకు మండల కేంద్రమైన రాయికోడ్ లో సర్పంచ్ బలమ్మోళ్ల రాధతుకారం ముం దస్తుగా చర్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బుధవారం నాడు గ్రామంలో గ్రామ శివార్లలో ఉన్న బావులు,బోర్లు లను ఉప సర్పంచ్ శివకుమార్, పంచాయతీ కార్యదర్శి శివశంకర్ తో కలసి నీటి నిల్వల సామర్థ్యము పరిశీలించారు. బావులలో పూడిక తీయడం,శుభ్రపరచడం,పనిచేయని బోర్లను బాగుచేసి వినియోగంలోకి తెచ్చి వచ్చే వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ రాధతుకారం తెలిపారు.

# నోడల్ అధికారులు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి

**జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్, ఐఏఎస్**
**మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై సాధారణ పరిశీలకుల సమీక్ష**
**ఎన్నికల ఏర్పాట్లను వివరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**



సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఆయా నోడల్ అధికారులు సమన్వయంతో తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్, ఐఏఎస్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్ నోడల్ అధికారులతో సమావేశమై, జిల్లాలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలోని 11 మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్ల వివరాలను సాధారణ పరిశీలకులకు వివరించారు. నేటి నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని, రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మున్సిపల్ ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో ఆయా నోడల్ అధికారులకు కేటాయించిన విధుల అమలు పురోగతి, ఇప్పటివరకు చేపట్టిన చర్యలపై సాధారణ పరిశీలకులు వివరంగా ఆరా తీశారు. దీనిపై నోడల్ అధికారులు తమ బాధ్యతల పరిధిలో చేపట్టిన చర్యలను పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు పలు సూచనలు చేసి, ఎన్నికల ప్రక్రియను ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, నోడల్ అధికారులు జానకి రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్.బి. రామాచారి, అఖిలేష్ రెడ్డి, అరుణ, తులచ్య నాయక్, జగదీష్, కిరణ్ కుమార్, చలపతిరావు, బాల్ రాజ్, విజయలక్ష్మి, స్వప్న, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి. అడిషనల్ కలెక్టర్ పాండు



## నిఘా బృందాలకు దిశానిర్దేశం.

సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....

ఎంతో బాధ్యతతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని అడిషనల్ కలెక్టర్ పాండు సూచించారు. మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని స్టాటిక్ సర్వైలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ నిఘా బృందాల అధికారులకు, జోనల్ అధికారులకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో అభ్యర్థుల ప్రచార సరళి పరిశీలన, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలను నిరోధించడం, ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం, నిరంతర తనిఖీల నిర్వహణ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి,జోనల్ అధికారుల విధులు,బాధ్యతలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, నిఘా బృందాలు సమర్ధవంతంగా, నిబద్ధతతో విధులు నిర్వహించాలని హితవు పలికారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని, సూచించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీల సమయంలో సాధారణ ప్రజలకు అనవసర ఇబ్బందులు ఏర్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని, ఎన్నికల వ్యయం, ప్రచార సరళి, ప్రలోభాల విషయంలో నిఘా బృందాలు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనింగ్స్ నోడల్ అధికారి రామాచారి, ఎం సి సి నోడల్ అధికారి జగదీష్, జోనల్ అధికారులు, ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి. అధికారులు పాల్గొన్నారు.

# సంఘ నియమావళికి విరుద్ధంగా ఏకపక్ష కమిటీ ?

**ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కొండాపూర్ మండల నాయకుల తీవ్ర ఖండన**



కొండాపూర్ మేజర్ న్యూస్

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్లంబర్ల దుర్గాప్రసాద్ మండలంలోని ముఖ్య నాయకులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా గొల్లపల్లి గ్రామంలో తన వ్యక్తిగత నిర్ణయంతో నూతన కమిటీ ఏర్పాటు చేయడాన్ని కొండాపూర్ మండల ముఖ్య నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ చర్యలు సంఘ నియమావళికి విరుద్ధంగా ఉండటంతో పాటు సంఘ ఐక్యతకు భంగం కలిగించే విధంగా ఉన్నాయని వారు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా సంఘ నియమాలను గౌరవిస్తూ వివరణ ఇవ్వాలని కోరారు. లేకపోతే మండల స్థాయిలో తగిన నిర్ణయాలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కొండాపూర్ మండల ముఖ్య నాయకులు

# మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డిని కలిసిన రామచంద్ర రెడ్డి నగర్ కాలనీవాసులు

రామచంద్రాపురం మేజర్ న్యూస్



రామచంద్రాపురం డివిజన్లోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వెన్నవరం మల్లారెడ్డి కాలనీ వాసులతో కలిసి బుధవారం మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. కాలనీ సంక్షేమానికి పెద్దల సహాయ సహకారాలు, కాలనీవాసుల సహకారాలతో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తారని ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు విష్ణువర్ధన్ రెడ్డి, విట్టల్ మల్లేశం, విశ్వనాథం, సుధాకర్ రెడ్డి, రాజశేఖర్, రాకేష్, రామకృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిరూర్ పాఠశాల చుట్టూ పిచ్చిమొక్కల తొలగింపు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్

మండలంలోని సిరూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల చుట్టూ దట్టంగా పిచ్చిమొక్కలు పెరిగిన క్రిమికిటకలు,విషసర్పాలు సంచరిస్తుండడంతో ,బడి చుట్టూ అపరిశుభ్రంగా ఉండడంతో బుధవారం నాడు గ్రామ సర్పంచ్ మారుతి,ఉప సర్పంచ్ శివ కుమార్ పరిశీలించి వెంటనే జేసీబీ తో పిచ్చిమొక్కలను తొలగింపజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మారుతి మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ గ్రామాభివృద్ధికి కొరకు కృషి చేస్తున్నామని వారు తెలిపారు.



# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఆర్డీవో జయ చంద్రారెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని బుధవారం మున్సిపాలిటీ కార్యాలయాన్ని నామినేషన్ ప్రక్రియలను అధికారులకు పలు సూచనలు తెలిపారు, ఆర్డీవో జయ చంద్రా రెడ్డి, తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి, మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జరుగుతున్న నామినేషన్ ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. నామినేషన్ దాఖలు కేంద్రంలో అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలు, కౌంటర్లు, పత్రాల పరిశీలన విధానం మరియు సిబ్బంది నియామకంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీ చేసే అభ్యర్థులకు ముఖ్య సూచనలు చేశారు. బ్యాంక్ ఖాతా లేకపోయినా నామినేషన్ తిరస్కరించబడదని, అయితే ఎన్నికల నిబంధనల ప్రకారం తదుపరి దశల్లో అభ్యర్థి డిస్క్వాలిఫై అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే, సెక్యూరిటీ డిపాజిట్ సాధారణ అభ్యర్థులకు రూ. 2,500/–, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు రూ. 1,250/– గా ఉంటుందని వివరించారు. అలాగే, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తు, క్యూలైన్ నిర్వహణ, తాగునీరు మరియు ఇతర ప్రాథమిక సదుపాయాలపై అధికారులతో చర్చించారు. ఎన్నికల ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా కొనసాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల్లో నియమించబడిన సిబ్బంది తమ బాధ్యతలను ఖచ్చితంగా నిర్వహించాలని, నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలని ఆర్డీవో ఆదేశించారు. ఈ సమావేశం లో తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తూప్రాన్, మున్సిపల్ కమిషనర్, గణేష్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది, మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి బుధవారం నాడు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ గోకుల్ యాదవ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సారా రామా గౌడ్, నాయకులు దుర్గా రెడ్డి, పోల నవీన్ కుమార్, గ్రామ వార్డు సభ్యులు రాజీ రెడ్డి, సందీప్ కుమార్, బొంతమ్మ సంగప్ప, మరియు శ్రీ గోకుల్ యాదవ సంఘం సభ్యులు తదితరులున్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ



మేజర్ న్యూస్, కొండపాక : సిద్దిపేట జిల్లా కొండపాక మండలం ఉమ్మడి వెలికట్ట గ్రామ ఆరెక్షత్రియ సంఘం మండల అధ్యక్షులు బూర్గుల సురేందర్ రావు, గ్రామ అధ్యక్షుడు ఇంగాల ముత్యం రావు ఆధ్వర్యంలో ఆరెపల్లి చౌరస్తాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు బుధవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బూర్గుల మానస సురేందర్ రావు, ఆరె క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షులు మానెం భూపతిరావులు ముఖ్య అతిథిలుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చత్రపతి శివాజీ మహారాజ్ గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసే ఉద్దేశంతో శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఆరెక్షత్రియుల ఆరాధ్య దైవం ఛత్రపతి మహారాజ్ చరిత్రను రేపటి భావి తరాలకు తెలిసేలా ఇలాంటి విగ్రహాలు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే శివాజీ జయంతి లోపు విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొండ్ర శ్రీనివాస్ రావు, రవీందర్ రావు, సావిలి బాబురావు, పురుషోత్తం రావు, బూర్గుల నరేందర్ రావు, నాల్గం మాదవరావు, ఇంగాల అనిల్ కుమార్, కోండ్ర వేంకటేశ్వర్లు, తిరుపతి రావు, కందుగుల కర్ణకర్, ఇంగాల ఐలయ్య , ప్రవిణ్, శ్రీనివాస్, సురేష్, కోండ్ర రామారావు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ పేరును తొలగించడం అప్రజాస్వామ్యం

- ఉపాధి హామీ కార్మికుల సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి
- వీబీజీ రాంజీ చట్టంతో పేదల ఉపాధికి తీవ్ర నష్టం





బెజ్జంకి,మేజర్ న్యూస్: దేశంలో లక్షలాది వ్యవసాయ కూలీల కుటుంబాలకు తిండి పెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి కేంద్రం మహాత్మా గాంధీ పేరును తొలగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఏఐసీసీ పిలుపుమేరకు ఉపాధి హామీ చట్టంపై కేంద్రం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నమిండ్ల శ్రీనివాస్,టీపీసీసీ ప్రధానకార్యదర్శి రెహ్మత్ హుస్సేన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రజల హృదయం నుంచి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తుడిచేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసిందని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. గ్రామీణ పేదలకు గౌరవం,పని,సామాజిక,ఆర్థిక భరోసా కల్పించడానికే ఉపాధి హామీ చట్టం అసలు ఉద్దేశమన్నారు. వీబీ–జీ రాంజీ చట్టాన్ని తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వాల నిధులలో కోత విధించి బడుగు,బలహీన వర్గాలను నిర్బంధ కూలీలుగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన చట్టం వల్ల కూలీలకు పనులు కావాలని కోరుకునే వెసులుబాటు,పని హక్కు ఉపాధి హామీ పథకంలో లేకుండా చేసిందని మండిపడ్డారు. వీబీ–జీ రాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం పేరు మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు కాంగ్రెస్ పార్టీ కార్మికులు,రైతులు,పేదల పక్షాన కేంద్రంపై పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్‌రెడ్డి,ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ,వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్,ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్,నాయకులు రావుల నరసయ్య, బైర సంతోష్,మధుసూదన్ రెడ్డి,శ్రావణ్,మల్లేశం,సాదిక్,సర్పంచులు,ఉప సర్పంచులు,కాంగ్రెస్ ఆయా విభాగాల అధ్యక్షులు,ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల ఆలయ కార్యనిర్వానాధికారిగా వీరేశం



పాపన్నపేట మేజర్ న్యూస్: రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా మాత ఆలయ కార్యనిర్వనాధికారిగా ఎం.వీరేశంను నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ శ్రీనివాస్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని కుషాయిగూడలో ఉన్న శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ఏడుపాయల వనదుర్గామాత ఆలయ ఈవోగా బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ ను రంగారెడ్డి దేవాదాయ ధర్మాదాయ శాఖకు బదిలీ చేశారు. దీంతో బుధవారం కార్యనిర్వనాధికారి వీరేశం ఆలయానికి చేరుకొని వనదుర్గామాత దర్శనం అనంతరం బాధ్యతలు చేపట్టారు. వీరేశం ఆలయానికి చేరుకొని వనదుర్గామాత దర్శనం అనంతరం బాధ్యతలు చేపట్టారు.

## ఆటోను ఢీకొన్న ట్రాక్టర్..

- దంపతుల మృత్యువాత
- కొడుకు కుమార్తెకు తీవ్రగాయాలు
- అక్కన్న పేట శివారు హైవేపై ఘటన





రామాయంపేట, మేజర్ న్యూస్ : ఆటోను ట్రాక్టర్ ఎదురుగా ఢీకొనగా దంపతులు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్రగాయాలైన ఘటన రామాయంపేట మండలం అక్కన్న పేట శివారులో మెదక్ రహదారిపై బుధవారం జరిగింది. స్థానిక ఎస్ ఐ బాలరాజ్ తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన పూసల మంజుల (36) ఆమె భర్త బాలరాజ్ (40) మరికొందరు కలిసి రామాయంపేట నుంచి హవేలీ ఘనపూర్ మండలం పాతూరి గ్రామంలో జరిగే సంతకు వెళుతున్నారు. ఈ క్రమంలో అక్కన్న పేట శివారులో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఆటోని ఢీకొంది దాంతో అందులో ఉన్న మంజుల స్పాట్ లోనే చనిపోగా,ఆమె భర్త బాలరాజ్ ట్రీట్ మెంట్ కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయాడు. కాగా వారి ఇద్దరు పిల్లలు అభి,అక్షిత తో పాటు మరో మహిళ పావని కి తీవ్రగాయాలు కాగా వారికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స జరిపిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. ఇందులో అభి పరిస్థితి సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది. మానవత్వం చాటుకున్న అదనపు ఎస్పీ : మెదక్ అదనపు ఎస్పీ మహేందర్ రోడ్డు ప్రమాద బాధితులను స్వయంగా హాస్పిటల్ తరలించి మానవత్వం చాటుకున్నారు. మెదక్ నుంచి ఆయన రామాయంపేట కు వస్తుండగా దారిలో ఈ ప్రమాదం ఆయన కంట పడింది. అక్కడి వారు క్షత గాత్రులను పట్టించు కాక పోవడంతో ఆయన గన్ మెన్ ప్రశాంత్, డ్రైవర్ గోవర్ధన్ తో కలిసి గాయపడిన వారిని అంబులెన్స్ లో ఎక్కించి హాస్పిటల్ కు తరలించారు.

# కంది పంటను క్షేత్ర ప్రదర్శన చేసిన తెలంగాణ

## రైతు విజ్ఞాన కేంద్రం, సిద్ధిపేట శాస్త్రవేత్త పల్లవి

### - మండల వ్యవసాయ అధికారి సత్యన్వేష్




సిద్దిపేట, (ప్రతినిధి/ అక్కుర్ పేట/ భూంపల్లి, ,మేజర్ న్యూస్. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిద్దిపేట శాస్త్రవేత్త డా. సి.హెచ్.పల్లవి, మండల వ్యవసాయ అధికారి సత్యన్వేష్ బుధవారం రోజున మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి స్వామి అనే రైతు కంది పంట లో తల కొనలు త్రుంచడం దీనినే "చిగుర్లు త్రుంచడం" లేదా "నిప్పింగ్" క్షేత్ర ప్రదర్శన చేసి పలు సూచనలు తెలియజేశారు.కంది పంటను విత్తిన తరువాత 45వ రోజు నుండి 60 రోజులలోపు, అనగా దాదాపు మొక్క ఎత్తు 3.0 ఫీట్లు నుండి 4 ఫీట్ల ఎత్తు ఉన్నప్పుడు తల కొనలు 3 అంగుళాల మేర త్రుంచి వేయాలన్నారు. ఒక ఎకరం కంది మొక్కల తలకొనలను ఒక మనిషి 3-4 గంటలలో చేయగలరని అన్నారు.ఈ మధ్య కాలంలో రైతులు తలకొనలు త్రుంచడం (నిప్పింగ్) పరికరం సహాయంతో లేదా బ్రష్ కట్టర్ తో చేయడం జరుగుతుందన్నారు.ఈ నిప్పింగ్ పరికరాన్ని బ్యాటరీ స్ప్రేయర్కి అమర్చి కంది పంటలో కొనలు త్రుంచడాన్ని ఒక మనిషి 4-5 ఎకరాలల్లో శ్రమ లేకుండా చేసుకోవచ్చునని చెప్పారు.కంది పంటలో తలకొనలు త్రుంచడం వలన, కంది మొక్కల ప్రక్క కొమ్మలు బలంగా వచ్చి పూత, కాత ఎక్కువ ఏర్పడి దిగుబడులు పెరుగుతాయన్నారు. ఇలా చేయడం వలన గాలి వెలుతురు బాగా ఆడి పురుగుల తెగుళ్ళ ఉధృతి కూడా తగ్గుతుందన్నారు.పూత సమయంలో పురుగుమందుల పిచికారి కూడా సులభం అవుతుందన్నారు. కొనలు త్రుంచని పంటతో పోల్చినప్పుడు కొనలు త్రుంచిన పంటలో దాదాపు 15 శాతం అధిక దిగుబడి సాధించినట్లు పరిశోధనలో తేలిందన్నారు. రైతులు కంది పంటలో తలకొనలు త్రుంచడం విధిగా చేయాలని, నీటి సౌలభ్యం ఉన్న వారు ఒక నీటి తడిని పూత ఏర్పడే దశలో ఇచ్చుకోవాలన్నారు. కొన్ని చోట్ల పూత రాలిపోవడం అనేది ప్రధాన సమస్య. ఈ సమస్య ముఖ్యంగా ఇసుక నేలల్లో పంటను సాగుచేసినప్పుడు. కనిపిస్తుందన్నారు. పూత రాలుటను నివారించడానికి ప్లానోఫిక్స్ 0.2 మి.లీ. లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకున్నట్లైతే పూత, పిందె రాలుటను అదుపు చేసుకోవచ్చునని చెప్పారు.కాయ ఏర్పడే దశలో బెట్ట పరిస్థితులను అధిగమించేందుకు ఒకసారి (13-0-45) పొటాషియం నైట్రేట్ 5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. కందిలో మారుకా మచ్చల పురుగు గమనించినట్లయితే ముందుగా వేపనూనె (అజాడిరాక్టిన్ 1500 పి.పి.యం.) 5 మి.లీ. మరియు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. ం డైక్లోరోవాస్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి మొక్క అంతా తడిచేలా పిచికారి చేసుకోవాలన్నారు. కందిలో కాయతొలిచే ఈగ గమనించినట్లయితే పూత దశలో పూత మరియు లేత కాయలు (లేదా) పిందెలలోకి గ్రుడ్లను పెడుతుందన్నారు. వీటి నుండి పొదిగిన తెల్ల పిల్ల పురుగులు గింజలను తింటూ గింజల మీద తెల్లని చారలను ఏర్పరుస్తాయన్నారు. దీని నివారణకు ఎసిపేట్ 75% యస్.పి 1.5 గ్రా. లేదా లామ్డాసైహాలోత్రిన్ 1.0 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.ఇలా చేసుకోవడం వలన కాయ, గింజ దృఢంగా ఉండి 10-15% అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన 20 మంది రైతులు పాల్గొన్నారు.

## లకుడారంలో ఉచిత వైద్య శిబిరం



కుకునూరుపల్లి/మేజర్ న్యూస్. కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శిల్పా నర్సింలు , పాలకవర్గం ఆధ్వర్యంలో త్రినేత్ర ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా 85 గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించగా .అందులో 31 మందికి కంటి ఆపరేషన్ లు చేయవలసి ఉంటుందని ఇతర ఆస్పత్రుల ధరల కంటే సగం ధరకే ఆపరేషన్లు నిర్వహించి మందులు అందజేస్తామని మరియు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పిస్తామని హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనానికి భూమి పూజ

### - సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య



కుకునూరుపల్లి/మేజర్ న్యూస్. గ్రామ అభివృద్ధికి దృఢ సంకల్పంతో పనిచేస్తా ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య అన్నారు.బుధవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో నూతన అంగన్వాడి భవనానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తమ దృష్టి తీసుకువస్తే పరిష్కారం చేసేదిశగా పనిచేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తా,గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి యువకులు గ్రామస్తులు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బోడబొట్ల శ్రీనివాస్ నాగులపల్లి సుజాత రఘుపతి మల్లి ప్రేమలత స్వామి కాయిత నాగులు కార్యదర్శి స్వప్న రెడ్డి ఎలాగారి బాలయ్య కారోబార్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: రాఘవపూర్ గ్రామానికి చెందిన కోదాది దేవదాస్ జ్ఞాపకార్థం అతని సోదరుడు కోదాది కిషన్ 15000 రూపాయల విలువగల క్రీడా దుస్తులను యువతకు, విద్యార్థులకు అందజేసినట్లు రాఘవాపూర్ గ్రామ సర్పంచ్ గ్యార పద్మ శ్రీనివాస్, బచ్చాయి పల్లి సర్పంచ్ లత యాదగిరి లు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజు భార్గవి, వ్యాయమ ఉపాధ్యాయులు అశోక్, వెంకటస్వామి లతో కలిసి విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏర్వ రమేష్, శారద, గ్రామ కార్యదర్శి యాదగిరి, కారోబార్ రమేష్, వేణు, సాగర్, లక్ష్మణ్, ఉపాధ్యాయుల బృందం, గ్రామ యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## చేర్యాలలో మొదలైన నామినేషన్ల పర్వం

### - తొలి రోజు అయిదు నామినేషన్లు దాఖలు



చేర్యాల/మేజర్ న్యూస్ చేర్యాల మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనం)లో బుధవారం ప్రారంభమైంది. మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డుల స్థానాలు ఉండగా, తొలి రోజు మొత్తం అయిదు నామినేషన్లు దాఖలయ్యాయి. 1 వార్డు నుండి అవుశెర్ల నాగమణి,2 వార్డు నుండి కమలాపురం గీతాంజలి,4 వార్డు నుండి నిమ్మ సుప్రజ ,10 వ వార్డు నుండి మేడిశెట్టి ఉమ,12 వ వార్డు నుండి శివగారి భవిత నామినేషన్ దాఖలయ్యాయని మున్సిపల్ నాగేందర్ తెలిపారు

## లైసెన్స్ కలిగిన తుపాకులను స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించాలి

### - పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్



సిద్దిపేట (ప్రతినిధి, మేజర్ న్యూస్.:స్థానిక సంస్థల సాధారణ (మున్సిపల్ ) ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున లైసెన్స్ తుపాకులు కలిగి ఉన్న వ్యక్తులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ నెల 31 లోపు డిపాజిట్ చేయాలనీ పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ బుధవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.ఎన్నికల కోడ్ పూర్తయిన తర్వాత తిరిగి నిబంధనల ప్రకారం తీసుకొని వెళ్లవచ్చునని తెలిపారు. ఈ నెల 31లోపు తుపాకులు డిపాజిట్ చేయని వారిపై రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ గురించి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను ప్రజలు, ప్రజా ప్రతినిధులు, తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న మండలాల హుస్నాబాద్ , చేర్యాల, దుబ్బాక, గజ్వేల్ సరిహద్దులో నాలుగు చెక్పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 24*7 వాహనాలు తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## గ్రామ అభివృద్ధి కొరకు వార్డు మెంబర్ లకు శాఖల కేటాయింపు

### - గ్రామ సర్పంచ్ ఆకుల స్వప్న హరీష్




సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: గ్రామ అభివృద్ధిలో భాగంగా వార్డు మెంబర్ లకు శాఖల కేటాయింపు చేసినట్లు గుర్రాల గొంది గ్రామ సర్పంచ్ ఆకుల స్వప్న హరీశ్ తెలిపారు. బుధవారం గ్రామంలో తొలి గ్రామ సభ ను నిర్వహించి, రాష్ట్ర కేబినేట్ మాదిరిగా గ్రామ కేబినేట్ ను ఏర్పాటు చేసి, సమస్యల పరిష్కారం కోసం గ్రామంలోని పది మంది వార్డు మెంబర్ లకు, ఒక్కో వార్డు మెంబర్ కు ఒక్కో శాఖ ను అప్పగించారు. గ్రామ ఉపసర్పంచ్ బెజుగం కృష్ణ కు ఆరోగ్య శాఖ, ఒకటవ వార్డు మెంబర్ జక్కిరెడ్డి వెంకట్ రెడ్డి కి పారిశుధ్యం, డంప్ షెడ్ నిర్వహణ శాఖ, రెండవ వార్డు మెంబర్ ఎల్లంల రాజు కు రెవెన్యూ శాఖ, మూడవ వార్డు మెంబర్ మంద నరేష్ కు విద్యుత్ శాఖ, స్ట్రీట్ లైట్స్ నిర్వహణ శాఖ, ఐదవ వార్డు మెంబర్ దొంగల స్వాతి మోహన్ రెడ్డి కి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, ఆరవ వార్డు మెంబర్ సందిరి పుష్ప శ్రీకాంత్ కు త్రాగు నీటి శాఖ, ఏడవ వార్డు మెంబర్ తోకల రాజు కు ఉపాధి హామీ శాఖ, ఎనిమిదవ వార్డు మెంబర్ బుర్ర విజయ లక్ష్మి శ్రీనివాస్ విద్యా శాఖ, తొమ్మిదవ వార్డు మెంబర్ పీట్ల కిషన్ హౌసింగ్ శాఖ, పదవ వార్డు మెంబర్ కిష్టాని సుజాత స్వామి కి వ్యవసాయ శాఖ లను అప్పగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో గ్రామ సభ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామంలో పారిశుద్ధం, అండర్ డ్రైనేజ్, వీధిలైట్లు,కచేరి,మంచినీటి సమస్యల పై చర్చించి ఇట్టి పనులు పూర్తయ్యేలా చేస్తామని గ్రామ సభ ద్వారా తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్,గ్రామ ఉపసర్పంచ్ గేరిగంటి బాబు, కార్యదర్శి నర్సింలు ,వార్డు సభ్యులు ప్రశాంత్, బండారి ఎల్లం, తాడేం లత, సామల సవిత మహేష్, నాయిని లక్ష్మణ్,పుష్ప, నగేష్, కాంగ్రెస్ నాయకులు నసీరుద్దీన్,పంజా మహేందర్, మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ, టిఆర్ఎస్ నాయకులు కిష్టారెడ్డి, శ్రీకాంత్ గౌడ్,రంజిత్ గౌడ్,ఫాజిల్, మావురంరాజు, నాయిని వెంకటేశం, గ్రామస్తులు చీకోటి వెంకటేశం,మహేష్,శివ, చంద్రకాంత్ గౌడ్,సిద్ధ రాములు, బండారి చంద్రయ్య, ఏఎన్ఎం బాలమణి, అనురాధ, అంగన్వాడీ టీచర్లు అరుణ, మణెమ్మ, ఆశ వర్కర్లు అనిత, బాలమణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామంలో బుధవారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన నేనావత్ మంగ్యకు మంజూరైన రూ.11,000, రూ. 9,000 విలువ గల రెండు చెక్కులను కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు కలిసి బాధితులకు అందజేశారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న వైద్య సాయాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు స్వామి,వినోద్ నాయక్,మల్లేశం, టిఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు పరశురాములు,మల్లేశం, పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా పెద్ద శంకరంపేట ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్. బోధన్ లయన్స్ క్లబ్ తో బుధవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి టోల్ ప్లాజా వద్ద నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎన్.హెచ్.ఏ.ఐ.ఆర్.ఇ రెహమాన్ ఖాన్ మాట్లాడుతూ వాహనాలు సురక్షితంగా నడపడానికి బాధ్యతయుతమైన రహదారి ప్రవర్తనలో కంటి దృష్టి కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. ప్రమాదాలను నివారించడంలో స్పష్టమైన కంటి దృష్టి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రహదారి భద్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి పి ఎల్ ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి. ఐ ఎం ఎస్ మేనేజర్ కాజా మొయినుద్దీన్.. పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి. ఏ ఎస్సై సంగమేశ్వర్. బోధన్ లైన్స్ క్లబ్ క్యాంప్ ఇంచార్జ్ హనుమంతరావు. ఎస్ సి పి ఐ ఎం ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో మొదటి రోజు నాలుగు నామినేషన్లు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీలో బుధవారం మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు మొదటి రోజు నాలుగు వేసినట్లు దాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు, తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని రెండు మూడు వార్డులో కాంగ్రెస్ అభ్యర్థులు మూడో వార్డు చిట్టిమల్ల అనిల్ కుమార్ ,రెండో వార్డ్ ? కొక్కొండ దీపక్ రెడ్డి ,అలాగే 10, బిజెపి అభ్యర్థి అలేఖ్య, 16, కంటాయపాలెం నవ్య, వార్డులలో బిజెపి అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు ఎలక్షన్ రీడింగ్ అధికారి గణేష్ రెడ్డి తెలిపారు,

## ఏడుపాయల వన దుర్గ మాత జాతరఘనంగానిర్వహించాలి

### - మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రజ్






మెదక్ జిల్లా కొల్చారం మండలం ప్రతి ఏడు జరిగే ఏడుపాయల పవిత్ర ఏడుపాయల వరదుర్గా మాత జాతర ఎల్లలు దాటేలా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. పవిత్ర ఏడుపాయల వనదుర్గా మాత జాతరను ఘనంగా నిర్వహించాలని, జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, పార్కింగ్, విద్యుత్ ,తాగునీరు బార్కెట్స్ లను ఏర్పాటు చేయాలన్నారు.జాతర పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, మరుగుదొడ్లు, చెత్త సేకరణ, బ్లీచింగ్ పౌడర్ , దోమల నివారణకు ఫాగు లాంటివి ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు.వివిధ సైన్ బోర్డులు, అంబులెన్స్, మందులు, అంటూ వ్యాధులు రాకుండా చర్యలు, కోవిడ్ 19 కు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.రవాణా, బస్సులు, వాహనాలు, గజ ఈతగాళ్లు, అన్ని చోట్ల సీసీ కెమెరాలు, పోలీస్ కంట్రోల్ రూమ్, వివిధ స్టాల్స్, పకడ్బందీగా దర్శనానికి క్యూలైన్ ఏర్పాటు, అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక యంత్రాలు, స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల కోసం ప్రత్యేక స్టాల్స్ లను ఏర్పాటు చేసి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.జాతరలో ఏ వస్తువులైన ఎక్కువ ధరలకు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని, జాతరలో అమ్మే తినుబండారాలలో ఎలాంటి రంగులు కలపకుండా చూడాలని, జాతరలో 18 సంవత్సరాల వయస్సు నిండని వారికి ఎలాంటి మత్తు పదార్థాలు విక్రయించరాదన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జాతరను ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఏడుపాయలకు వెళ్లి శనివారం వరకు జాతరకు సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారుచేసి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గద్దెపై కొలువుదీరిన సారలమ్మ





మద్దూర్/మేజర్ న్యూస్. మండలంలోని కూటిగల్ గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. తొలి రోజు సారలమ్మ తల్లి గద్దెపై కొలువుదీరింది. ఒగ్గుడోళ్ళు, డప్పు చప్పులతో, శివసత్తుల పూనకాల మధ్య కోయ పూజారులు సారలమ్మను వనం నుండి ఊరేగింపుగా గద్దెకు చేర్చారు. దీంతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది. భక్తులు అమ్మవార్లకు ఎత్తు బంగారం ఇచ్చి ముక్కులు చెల్లించుకున్నారు. గద్దెపై కొలువైన సారాల అమ్మకు మొక్కులు చెల్లించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో కూటిగల్ గ్రామానికి చేరుకున్నారు. జాతరకు వచ్చే భక్తులకు గ్రామపంచాయతీ, జాతర కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసారం బాలకృష్ణ, రెడ్యా నాయక్ తండ గ్రామ సర్పంచ్ రూపేష్ నాయక్, కూటిగల్ గ్రామ ఉపసర్పంచ్ గొల్లపల్లి వేణుగోపాల్ గౌడ్, జాతర కమిటీ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, జాతర కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో శాతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి





రేగోడు మేజర్ న్యూస్: పదవ తరగతిలో విద్యార్థులు శాతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని మెదక్ డీఈవో విజయ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం రేగోడు లోని కేజీబీవీ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను డివో అకస్మిక తనకి చేశారు. ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యాబోధన చేస్తున్నారని, విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. వచ్చే వార్షిక సంవత్సరానికి మండలంలో ఉపాధ్యాయుల ఖాళీల భర్తీకి కృషి చేస్తామని అన్నారు. ఏకో ఉపాధ్యాయ పాఠశాలలకు ఉన్న ఉపాధ్యాయుల సిబ్బందిని సర్దుబాటు చేసుకోవాలని ఎంఈఓ గురునాథ్ కు ఆదేశించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని డిఈఓ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ జగదీశ్వరి కాంప్లెక్స్ హెచ్ఎం సుశీల, కేజీబీవీ, ఎస్ఓ స్వయంప్రభ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డపోతారంలో మూడు నామినేషన్లు దాఖలు

**జిన్నారం మేజర్ న్యూస్:**

2వ సాధారణ పురపాలక ఎన్నికలు2026లో భాగంగా గడ్డపోతారం పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం నామినేషన్ల స్వీకరణ కొనసాగింది. తొలి రోజు మొత్తం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. 1వ వార్డులో కాంగ్రెస్ నుంచి బాలుగారి మాధవి, 2వ వార్డులో కాంగ్రెస్ నుంచి సూరారం విజయలక్ష్మి, 6వ వార్డులో బీఆర్ఎస్ నుంచి చిట్ల సరిత నామినేషన్ దాఖలు చేశారు. ఈ విషయాన్ని సహాయ జిల్లా ఎన్నికల అధికారి, కమిషనర్ వెంకటరామయ్య వెల్లడించారు.

జిన్నారం మున్సిపాలిటీలో...

మున్సిపల్ సాధారణ ఎన్నికల సందర్భంగా మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. మండల పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో మొదటి రోజు మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. మూడో వార్డు జంగంపేట కు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సింధూనూరి ఆశా దేవి, నాలుగో వార్డ్ జిన్నారం వీఆర్ఏ అభ్యర్థిగా మందా సంతోష, 9వ వార్డు కొడకంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఉన్నాల సరిత మొదటిరోజు నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఉన్నారని కమిషనర్ తిరుపతి వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టారు.

## నామినేషన్ దాఖలు చేసిన 35 వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి రవీందర్ నాయక్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మొదలవడంతో సంగారెడ్డిలో రాజకీయ కోలాహలం మొదలైంది. ముప్పై ఐదవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రవీందర్ నాయక్ తన నామినేషన్ దాఖలు చేశారు. వార్డు ప్రజల ఆశీర్వాదంతో తాను ఖచ్చితంగా గెలుస్తానని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రతకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వార్డు అభివృద్ధికి శ్రీకారం చుడతామని అన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన 21 వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి వీణా హరీష్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మొదలవడంతో సంగారెడ్డిలో రాజకీయ వేడి మొదలైంది. 21 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తోపాజి వీణ హరీష్ తన నామినేషన్ దాఖలు చేశారు. వార్డు ప్రజల ఆశీర్వాదంతో తాను ఖచ్చితంగా గెలుస్తానని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రతకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వార్డు అభివృద్ధికి శ్రీకారం చుడతామని అన్నారు.

## నుతన సర్పంచ్ లక్ష్మణ్ కు ఘన సన్మానం

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

రాయికోడ్ మండలంలో ని మహబత్ పూర్ గ్రామం సర్పంచ్ రెండో విడత నిర్వహించిన ఎన్నికల్లో భాగంగా ఇటీవల స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్ గా ఎన్నికైన ఏల్గొయి లక్ష్మణ్ గారికి బుధవారం నాడు అభినందించి సంగారెడ్డి లారీ అసోసియేషన్స్ అధ్యక్షుడు అఫజల్ బాయ్ మరియు స్నేహితులు అభినందించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపి మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువా పూలమాలలతో సన్మానించి స్వీట్ తినిపించారు. ఈ యొక్క కార్యక్రమంలో అందోల్ నియోజవర్గం కురుమ సంఘం అధ్యక్షుడు నాగభూషణం బాలరాజ్ తదితరులు ఉన్నారు



## నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్తి నర్సమ్మ ప్రసాద్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డిలో మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైంది. నామినేషన్ల మొదటి రోజే పలు వార్డులలోని అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ముప్పైఐదవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా నర్సమ్మ ప్రసాద్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తమను గెలిపిస్తాయని వార్డు అభివృద్ధి తమ లక్షమని వారు అన్నారు. నిర్మల జగ్గారెడ్డి ఆశీస్సులు తమపై నిండుగా ఉన్నాయని ఎన్నికల్లో కచ్చితంగా గెలుస్తామని అన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్ది శ్రీలత శ్రీశైలం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డిలో మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైంది. నామినేషన్ల మొదటి రోజే పలు వార్డులలోని అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. తొమ్మిదవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీలత శ్రీశైలం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తమను గెలిపిస్తాయని వార్డు అభివృద్ధి తమ లక్షమని వారు అన్నారు. నిర్మల జగ్గారెడ్డి ఆశీస్సులు తమపై నిండుగా ఉన్నాయని ఎన్నికల్లో కచ్చితంగా గెలుస్తామని అన్నారు.




## ప్రచారం ప్రారంభించిన 3వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి చిరు.



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట లోని మూడవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి చిరు ఇంటింటి ప్రచారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరియు టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో మూడవ వార్డును అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని, వార్డులో ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తానని ఓటర్లకు హామీ ఇవ్వడం జరిగింది. వార్డులో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజు, భాస్కర్, ప్రేమ్ సాగర్, మోహన్ కృష్ణ ,మని, లాజర్, నితిన్, దిలీప్, భరత్, విజయ్, మహేష్, జావిద్, మజీద్ ,ప్రేమ్ కుమార్ తును, సుధాకర్, లడ్డు, సద్దాం, సత్యానందం, నరేష్, చిరు యువసేన సైనికులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన కాజీపల్లి బీఆర్ఎస్ నాయకులు

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపాలిటీలో పార్టీలలో చేరిక పర్వాలు జోరుగా కొనసాగుతున్నాయి. అధికార ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన నాయకగణం కార్యకర్తలు పార్టీలు మారుతున్నారు. బుధవారం జిన్నారం మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు సమ్ము రాజేశ్వరి మహేందర్ కాంగ్రెస్ కండువాళ్ళు కప్పుకున్నారు. మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాండేట్ నీలం మధు ముదిరాజ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి నీలం మధు ముదిరాజ్ పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాజిపల్లి గ్రామ అధ్యక్షుడు సయ్యద్ రాహుల్ , ఉపాధ్యక్షులు బోయిని గోపాల్, మాజీ కోఆప్షన్ నెంబర్ వాహబ్ , సీనియర్ నాయకులు రాజు చారి , వేణు చారి , మాజీ వార్డ్ మెంబర్ సురేష్, నాయకులు హకీం, నవీన్ చారి, సయ్యద్ అహ్మద్ , శ్రీశైలం, రజనీకాంత్ , అరుణ్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

## పారిశుద్ధ్య పనులు తనిఖీ చేసిన సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం డివిజన్ పరిధిలోని వార్డులలో చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్ బుధవారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులలో డ్రైనేజీల సమస్య పరిష్కరించారు, పలు వార్డులలో పర్యటించి చెత్త సేకరణ మొరుగు నిర్వహణ పద్ధతులను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ మున్సిపాలిటీ స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, పారిశుద్ధ్య సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.



# నూతన కోడ్ లతో కార్మికులకు అన్యాయం...

## -ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్



**బెజ్జంకి,మేజర్ న్యూస్:**
కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లతో కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టాపురం లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం మండల కేంద్రంలో కార్మికుల సమావేశం నిర్వహించారు.కార్యక్రమానికి లక్ష్మన్ హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 1న జరిగే సిద్దిపేట జిల్లా సదస్సును అలాగే ఫిబ్రవరి 12న నిర్వహించే సార్వత్రిక సమ్మెను రైతులు,కార్మికులు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సిపిఐ, సిపిఎం,సిఐటియు,ఏఐవైఎఫ్ నాయకులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి,సంగెం మధు,బోనగిరి రూపేష్,దొంతరవేణి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ రూటవేటర్ చోరీ....

**మద్దూర్/మేజర్ న్యూస్....**
వ్యవసాయ పనిముట్టు ట్రాక్టర్ రూటవేటర్ చోరీకి గురైన సంఘటన మండలంలోని కూటిగల్ గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుడు తుషాలపురం మహిపాల్ తెలిపిన వివరాల ప్రకారం తన వ్యవసాయ పనులు ముగించుకొని తన వ్యవసాయ బావి వద్ద భూమి చదును చేసే ట్రాక్టర్ రూటవేటర్ నిలిపి రావడంతో మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు అపహరించినట్లు తెలిపారు. తాను రోజు మాదిరిగా సాయంత్రం వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వెళ్లి బుధవారం ఉదయం భారీ వద్దకు వచ్చి చూసేసరికి రోటవేటర్ కనిపించడం లేదని తెలిపారు. సుమారు ఆ పరికరం విలువ 90 వేల నుండి లక్ష రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. ఈ ఘటనపై స్థానిక మద్దూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తుషాలాపురం మహిపాల్ తెలిపారు.

# గాంధీ పేరును తొలగించడం అప్రజాస్వామ్యం..

## -ఉపాధి హామీ కార్మికుల సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి..

## -వీబీ-జీ రాంజీ చట్టంతో పేదల ఉపాధికి తీవ్ర నష్టం



**బెజ్జంకి,మేజర్ న్యూస్:**
దేశంలో లక్షలాది వ్యవసాయ కూలీల కుటుంబాలకు తిండి పెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి కేంద్రం మహాత్మా గాంధీ పేరును తొలగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.ఏఐసీసీ పిలుపుమేరకు ఉపాధి హామీ చట్టంపై కేంద్రం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నమిండ్ల శ్రీనివాస్,టీపీసీసీ ప్రధానకార్యదర్శి రెహ్మాత్ హుస్సేన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రజల హృదయం నుంచి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తుడిచేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసిందని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు.గ్రామీణ పేదలకు గౌరవం,పని,సామాజిక,ఆర్థిక భరోసా కల్పించడానికే ఉపాధి హామీ చట్టం అసలు ఉద్దేశమన్నారు.వీబీ-జీ రాంజీ చట్టాన్ని తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వాల నిధులలో కోత విధించి బడుగు,బలహీన వర్గాలను నిర్బంధ కూలీలుగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు.టీపీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన చట్టం వల్ల కూలీలకు పనులు కావాలని కోరుకునే వెసులుబాటు,పని హక్కు ఉపాధి హామీ పథకంలో లేకుండా చేసిందని మండిపడ్డారు.వీబీ-జీ రాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకం పేరు మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు కాంగ్రెస్ పార్టీ కార్మికులు,రైతులు,పేదల పక్షాన కేంద్రంపై పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ,వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్,ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్,నాయకులు రావుల నరసయ్య,బైర సంతోష్,మధుసూదన్ రెడ్డి, శ్రావణ్, మల్లేశం, సాదిక్,సర్పంచులు,ఉప సర్పంచులు, కాంగ్రెస్ ఆయా విభాగాల అధ్యక్షులు,ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





# పాఠశాలాభివృద్ధికి కృషి చేస్తా

## హద్నూర్ గ్రామ సర్పంచ్ మతంశెట్టి ప్రవీణ్




**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**
మండలంలోని హద్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హద్నూర్ గ్రామ సర్పంచ్ మతంశెట్టి ప్రవీణ్ అన్నారు. మంగళవారం హద్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠాశాలలో చదువుతున్న విద్యార్థులకు 200 ప్లేట్స్, 200 గ్లాసులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందున్నారు. అందుకు విద్యార్థులు చిన్న నాటి నుంచే క్రమ శిక్షణతో మెలిగితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకవస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం విద్యార్థులకు రూ.10వేలను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రుబీన షబ్బీర్ ఖాన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరు రిజిస్ట్రేషన్ ఆఫీస్ శంకుస్థాపన కు హాజరైన మంత్రులు పొంగులేటి, వివేక్..

## ఘన స్వాగతం పలికిన నీలం మధు ముదిరాజ్..



**పటాన్ చెరు మేజర్ న్యూస్**
పటాన్ చెరు లోని కర్ధనూర్ లో నూతనంగా నిర్మించతలపెట్టిన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ శంకుస్థాపన కార్యక్రమానికి రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి హాజరయ్యారు. మార్గమధ్యంలో ఔటర్ రింగ్ రోడ్డు వద్ద మంత్రులిద్దరికి మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ఘన స్వాగతం పలికారు. ఇద్దరికి పూల బొకేలు అందించి శాలువలు కప్పి సత్కరించారు. పటాన్ చెరు కు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మంజూరు చేయడంతో పాటు కర్ధనుర్ లో స్థల కేటాయింపు చేసి భవన నిర్మాణం పనులు మొదలు పెడుతున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయ ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు ప్రయాణ భారం తగ్గడంతో పాటు సమయం రవాణా ఖర్చులు కలిసి వస్తాయని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధికి సహకరిస్తున్నందుకు నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

# నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

చేర్యాల మేజర్ న్యూస్ ...



చేర్యాల :-రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 ప్రక్రియలో భాగంగా మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి చేర్యాల పట్టణంలోని పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పురపాలక సంఘం నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ కే హైమావతి పరిశీలించారు. మున్సిపాలిటీ నామినేషన్ ప్రక్రియను జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అయేషా మస్రత్ ఖానం ,ఐఏఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిబంధనలు ప్రకారం నామినేషన్లు స్వీకరిస్తున్నామని సిబ్బంది తెలుపగా, స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శన ప్రకారం అన్ని సౌకర్యాలు ఉన్నాయా హెల్ప్ డెస్క్ ,మరియు ఆయా రిటర్నింగ్ అధికారుల పనితీరును పరిశీలించారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు చేయాలన్న 9014192463 ఫోన్ నెంబర్ను సంప్రదించాలని  తెలిపారు .ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేశారు నేటి నుండి మూడు రోజులపాటు ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మున్సిపల్ సెంటర్లో నామినేషన్ స్వీకరించనున్నారు. ఫిబ్రవరి 11న పోలింగ్ పోలింగ్, 13వ తేదీన కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం సెంటర్ చుట్టూ 100 మీటర్లలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు .

# పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి......

## జిల్లా కలెక్టర్.... హైమావతి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....



ఎస్సీ కార్పొరేషన్ పెండింగ్ అప్లికేషన్లను త్వరగా పరిష్కరించి లబ్ధిదారులకు జీవనోపాదులు కల్పించాలని జిల్లా కలెక్టర్ హేమావతి బ్యాంకర్లను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో  బ్యాంకర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా జిల్లాలో 2020-21 సంవత్సరానికి గాను నిర్దేశిత లక్ష్యాల మేరకు డైరీ ఫార్మ్స్ ఏర్పాటు మరియు ఇతర ఆర్థిక సహాయపథకాలు కొన్ని పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీతో బ్యాంకు రుణాలు మంజూరు అయితే  జీవనోపాదులు ఏర్పాటు చేసుకోవడానికి లబ్ధిదారులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని నిరుపేదలైన ఇలాంటి వారికి బ్యాంకర్లు చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆయా దరఖాస్తులలో ఎక్కువగా ఎస్బిఐ, యుబిఐ, టిజిబి లలో ఉన్నాయని అన్నారు. బ్యాంకర్లు ఆయా దరఖాస్తులను మరొకసారి పరిశీలించి అర్హత ఉన్నవారికి రుణాలను త్వరగా మంజూరు చేయాలని అన్నారు . రుణాలు పొందడానికి  ఏదేని కారణాలతో అర్హత లేనిచో వారికి ఆ వివరాలను తెలియజేయాలని బ్యాంకర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఇడి విజయ్ భార్గవ్, ఎల్డిఎం హరిబాబు, బ్యాంకుల రీజినల్ మేనేజర్స్, మేనేజర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...





ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం మెదక్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను అదనపు ఎస్పీ మహేందర్, అదనపు కలెక్టర్ నగేష్ లతో కలసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ పి ఆర్ ఓ బాబు రావు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ



మేజర్ న్యూస్, కొండపాక :

సిద్దిపేట జిల్లా కొండపాక మండలం ఉమ్మడి వెలికట్ట గ్రామ ఆరెక్షత్రియ సంఘం మండల అధ్యక్షులు బూర్గుల సురేందర్ రావు, గ్రామ అధ్యక్షుడు ఇంగాల ముత్యం రావు ఆధ్వర్యంలో ఆరెపల్లి చౌరస్తాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు బుధవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బూర్గుల మానస సురేందర్ రావు, ఆరె క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షులు మానెం భూపతిరావులు ముఖ్య అతిథిలుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..  చత్రపతి శివాజీ మహారాజ్ గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసే ఉద్దేశంతో శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఆరెక్షత్రియుల ఆరాధ్య దైవం ఛత్రపతి మహారాజ్ చరిత్రను రేపటి భావి తరాలకు తెలిసేలా ఇలాంటి విగ్రహాలు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే శివాజీ జయంతి లోపు విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొంద్ర శ్రీనివాస్ రావు, రవీందర్ రావు, సావిలి బాబురావు, పురుషోత్తం రావు, బూర్గుల నరేందర్ రావు, నాల్గం మాదవరావు, ఇంగాల అనిల్ కుమార్, కోంద్ర వేంకటేశ్వర్లు, తిరుపతి రావు, కందుగుల కర్ణకర్, ఇంగాల ఐలయ్య , ప్రవిణ్, శ్రీనివాస్, సురేష్, కోంద్ర రామారావు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీ:కొన్న ట్రాక్టర్..

**దంపతుల మృత్యువాత.**

**కొడుకు కుమార్తెకు తీవ్రగాయాలు.**

**అక్కన్న పేట శివారు హైవేపై ఘటన.**

రామాయంపేట, మేజర్ న్యూస్

ఆటోను ట్రాక్టర్ ఎదురుగా ఢీకొనగా దంపతులు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్రగాయాలైన ఘటన రామాయంపేట మండలం అక్కన్న పేట శివారులో మెదక్ రహదారిపై బుధవారం జరిగింది.స్థానిక ఎస్ ఐ బాలరాజ్ తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన  పూసల మంజుల (36) ఆమె భర్త బాలరాజ్ (40) మరికొందరు కలిసి రామాయంపేట నుంచి  హవేలీ ఘనపూర్  మండలం పాతూరి గ్రామంలో జరిగే సంతకు వెళుతున్నారు.ఈ క్రమంలో అక్కన్న పేట శివారులో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఆటోని ఢీకొంది దాంతో అందులో ఉన్న మంజుల స్పాట్ లోనే చనిపోగా,ఆమె భర్త  బాలరాజ్ ట్రీట్ మెంట్ కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయాడు. కాగా వారి ఇద్దరు పిల్లలు అభి,అక్షిత తో పాటు మరో మహిళ పావని కి  తీవ్రగాయాలు కాగా వారికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స జరిపిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. ఇందులో అభి పరిస్థితి సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది.

మానవత్వం చాటుకున్న అదనపు ఎస్పీ...మెదక్ అదనపు ఎస్పీ మహేందర్ రోడ్డు ప్రమాద బాధితులను స్వయంగా హాస్పిటల్ తరలించి మానవత్వం చాటుకున్నారు.మెదక్ నుంచి ఆయన రామాయంపేట కు వస్తుండగా దారిలో ఈ ప్రమాదం ఆయన కంట పడింది.అక్కడి వారు క్షత గాత్రులను పట్టించు కాక పోవడంతో ఆయన గన్ మెన్ ప్రశాంత్, డ్రైవర్ గోవర్ధన్ తో కలిసి గాయపడిన వారిని అంబులెన్స్ లో ఎక్కించి హాస్పిటల్ కు తరలించారు.

